నవతెలంగాణ

నల్లగొండ

1

శుక్రవారం మే 31, 2024 www.navatelangana.com

జన్మదిన వేడుకల్లో ..ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఒంటెపాక అశ్విన్ జన్మదిన సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయనను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన జంజీరాల తిరుమలేష్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర



లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని చలకుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి సీతార అన్నారు. గురువారం మండలం లోని తుంగతుర్తి గ్రామంలో విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి మాట్లాడారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచి మీద కంపెనీ పేరు,విత్తనరకం, బ్యాచ్ నెంబర్,లాట్ నెంబర్,రేటు ఉన్నదో పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెండే విష్ణుప్రియ సైదులు,రైతులు పాల్గొన్నారు.

పంపిణీకి.. సిద్ధంగా పుస్తకాలు



- ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

గవర్నమెంట్ స్కూల్ లకు కొత్త బుక్స్ వచ్చేశాయి. వచ్చే నెల 12 న స్కూల్స్ రీ ఓపెన్ కానున్న నేపథ్యంలో స్టూడెంట్లకు బుక్స్ సకాలంలో అందించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తులు ముమ్మరం చేశారు. ఇప్పటికే సర్కారుకు పంపిన ఇండెంట్ తో బుక్స్ జిల్లాకు చేరుకున్నాయి. విద్యా సంవత్సరంఆరంభించిన వెంటనే వీటిని స్టూడెంట్లకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

నల్లగొండ జిల్లాలోని 1483 సర్కారు స్కూల్స్ ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 1126, ప్రాథమికోన్నత పాఠశాలలు 128, ఉన్నత పాఠశాలలు 229, ఉండగా గురుకులాలు, కేజీబీవీ, స్కూలు కలిపి 108ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 101222 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒకటి నుంచిపదో తరగతి వరకు చదివేవిద్యార్థులకు బుక్స్ అందించనున్నారు. ఈ మేరకు జిల్లా మొత్తంగా అన్ని సబ్జెక్టులకు 6లక్షలా 40 వేలు బుక్స్ అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారులు ఇటీవల ఉన్నతాధికారులకు ఇండెంట్ పంపించగా, జిల్లాకు ఇప్పటివరకు 5,40,000 బుక్స్ వచ్చాయి. వీటిని ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని డీఈవో ఆఫీస్ వద్ద గోడౌన్ లోభద్రపరిచారు.

పంపిణీకి ఏర్పాట్లు...

గత విద్యాసంవత్సరం వంద శాతం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ విద్యాసంవత్సరంలోనూ అందించాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బుక్స్ జిల్లా కేంద్రానికి చేరగా వీటిని ఇప్పటికే ఎంఈవోలకు అందజేశారు. ఆయా మండలాల విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూళ్లకు కేటాయించిన బుక్స్‌ను ఎంఈవోలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించనున్నారు.

స్కూల్స్ రీ ఓపెన్ వరకు పంపిణీ పూర్తి... డీఈఓ బొల్లారం బిక్షపతి



జిల్లాకు రావాల్సిన పాఠ్య పుస్తకాలు దాదాపుగా అందుబాటులోకి వచ్చాయి. మరో లక్ష బుక్స్ రావాల్సి ఉంది. ఇవి కూడా త్వరలోనే రానున్నాయి. ఇప్పటికే ఎంఈవోలకు సమాచారం ఇచ్చాం. స్కూల్స్ రీ ఓపెన్ రోజు వరకు పుస్తకాలు, నోట్ బుక్ల పంపిణీని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలు పంపిణీ

- మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య



నవతెలంగాణ-చండూరు

చండూరుకి వచ్చిన పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలను మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి. ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి రేవతి ఆధ్వర్యంలో ఆగ్రో రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్ కి మునుగోడు వ్యవసాయ డివిజన్ పరిధిలో పచ్చిరొట్టె ఎరువులు అయిన జీలుగ మొదటి దఫాలో మునుగోడు మండలానికి 30 క్వింటాలు, చండూర్ కి 40 క్వింటాలు నాంపల్లికి 18 క్వింటాలు, రెండవ దఫాలో జీలుగ మునుగోడు మండలానికి 19.80 క్వింటాలు వచ్చాయని తెలిపారు. జనుము మునుగోడుకి 20 క్వింటాలు చండూర్‌కి 10క్వింటాలు వచ్చాయి అన్నారు. కావలసిన రైతులు భూమి పాసుపుస్తకం, ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చి సబ్సిడీ విత్తనాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఓ టెక్నికల్ మల్లేష్, ఎఈ ఓ నాగార్జున రైతులు పాల్గొన్నారు.



చెరువు శిఖం హద్దులు గుర్తించేందుకు బృందాలు ఏర్పాటు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -మిర్యాలగూడ

చెరువు శిఖం భూములు కాజేస్తున్నారని గురువారం నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించారు. గురువారం సర్వే అధికారులు పందిర్లపల్లి చెరువును పరిశీలించారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం హద్దులు నిర్ణయించేందుకు ఇరిగేషన్ అధికారులతో కలిసి మూడు టీంలను ఏర్పాటు చేయనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. చెరువు శిఖం భూములు ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పందిర్లపల్లి చెరువును పూర్తిగా సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. ఆయన వెంట డీఐ బాలాజీ సర్వేయర్ ఖాద్రి, ఆర్ఐలు సత్యనారాయణ. రామకృష్ణ. తదితరులు ఉన్నారు.

కథలు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దోహదం



నవతెలంగాణ-చండూరు

పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ రచయిత్రి ముంజలూరి కృష్ణకుమారి అన్నారు. గురువారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన బాల సాహిత్య సదస్సులో పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన 'బహుమతి' పిల్లల పుస్తకంలో ఎన్నో మంచి కథలు ఉన్నాయని ప్రతి కథ నైతిక విలువలు పెంపొందించే విధంగా పిల్లలకు ఉపయో గపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జుర్రు చెన్నయ్య, చొక్కాపు వెంకటరమణ, గంగిశెట్టి శివకుమార్, పుప్పాల కృష్ణమూర్తి, పైడిమరి రామకృష్ణ, లలితా దేవి, అమరవాది నీరజ, గరిపల్లి అశోక్, ఉండ్రాల రాజేశం, వడ్డేపల్లి వెంకటేష్, సాగర్ల సత్తయ్య బివి స్వామి, రామకృష్ణ, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



సెన్స్ ఒలంపియాడు టాలెంట్ పరీక్షలలో ఏవీఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన సిహెచ్ సుదీక్ష చంద్ర రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు, జి అక్షయ రాష్ట్రస్థాయిలో 6 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ట్రస్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కందాల పాపిరెడ్డి శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం గ్రూప్స్ అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక వర్గ ఐక్య పోరాటాల సారధి సీఐటీయూ

- రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
- ఘనంగా 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కార్మిక వర్గ ఐక్యపోరాటాల సారధి సీఐటీయూ అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని హమాలీ యూనియన్ కార్యాలయం దగ్గర ఆ యూనియన్ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి వీరారెడ్డి మాట్లాడుతూ కార్మికవర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేసి దోపిడీ రహిత కార్మికవర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా 1970లో సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. దేశ సమైక్యత సార్వభౌమత్వం, సమగ్రత, ప్రజాస్వామ్య హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని, ప్రజలకు, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ బిల్లు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్ముతూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మనిటైజేషన్ పైప్ లైన్ వంటి చర్యలతో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పరుస్తుందని విమర్శించారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మెడికల్ రిప్స్‌కి చట్టబద్ధమైన పని పరిస్థితులు, పని గంటలు, కనీస వేతనాల ఫైనల్ నోటిఫికేషన్, మందుల ధరలపై జీఎస్టి ఎత్తివేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26000 అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాల కోసం ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ సెక్యూరిటీ గార్డ్స్, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు గంజినాగరాజు, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీవర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కత్తుల యాదయ్య, నలగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ యూనియన్ అధ్యక్షుడు హరీష్ మారయ్య , కార్యదర్శి కాడింగ్ రవికుమార్, మెడికల్ సేల్స్ రిప్రజెంటిటీస్ యూనియన్ నల్గొండ బ్రాంచ్ అధ్యక్షులు చెరుపల్లి నిరంజన్, కార్యదర్శి రావుల రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, నల్గొండ పట్టణంలోని వివిధ యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు వీరబాబు, వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్‌లో

నల్లగొండడెస్క్ : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని దొడ్డి కొమరయ్య భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుజ్జుల కొండలు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసినంతరం సీనియర్ నాయకులు బండారి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా నాయకులు ఎస్.కె బషీర్ మాట్లాడుతూ సీఐటీయూ ఆవిర్భావించినప్పటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి బత్తుల గోవిందు, ఎండి.యూసుఫ్, ఆనంద్ పాల్, దాసరి హనుమంతు, రోశయ్య,చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నకిరేకల్

నకిరేకల్ : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వంటేపాక వెంకటేశ్వర్లు సిఐటియు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వీరయ్య, బి సైదులు, సతీష్, నరసింహ, వెంకన్న, లింగయ్య, బిక్షం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : ఎరుపులోన మెరుపు ఉండి పోరాడే శక్తి ఉన్న గలది ఎర్రజెండాయని అదే కార్మికుల కు అండ అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు అన్నారు. మండలకేంద్రంలో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ సెంటర్లో జెండాలు ఎగురవేసి కేక్ కట్ చేసి కార్మికులకు పంపిణీ చేశారు .అనంతరం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగాకేంద్ర ప్రభుత్వం విభజించి కార్మికులు సంఘాన్ని పెట్టుకునేహక్కులేకుండా చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్, హుస్సేన్ ,నాయకులు సుబ్బు, జానుమియా, శ్రీను, వెంకటయ్య అనుముల అంజి, లింగయ్య ,శంకర్, ఆంజనేయులు ,ఈదయ్య సైదమ్మ ,రజిత పాల్గొన్నారు.



హాలియాలో



కేతెపల్లి

కేతెపల్లి : కార్మికుల హక్కుల సాధించడంలో ముందు వరుసలో ఉండే ఉద్యమాలు చేసే ఏకైక సంఘం సీఐటీయూ అని ఆ సంఘ మండల కన్వీనర్ అదిమల సుధీర్ అన్నారు. మండల కేంద్రములో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఆశీర్వాదం కోటయ్య జానయ్య జ్యోతి శోభ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- ఐదవ స్థాయి సంఘం చైర్మెన్ కంకణాల ప్రవీణా రెడ్డి





నవతెలంగాణ-నల్లగొండటౌన్

గ్రామాలలో బాల్యవివాహాలు, శిశు విక్రయాల నిర్మూలనకు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు చొరవ చూపాలని ఐదవ స్థాయి సంఘం చైర్మెన్ కంకణాల ప్రవీణా రెడ్డి అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్, సమావేశ మందిరంలో ఒకటవ స్థాయి సంఘం (ఆర్థికం) ఏడవ స్థాయి సంఘం (పనులు) రెండవ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి) నాలుగవ స్థాయి సంఘం (విద్య, వైద్యం) జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ గర్భిణీ స్త్రీలకు, నవజాత శిశువులకు, బాలింతలకు నాణ్యతతో కూడిన పౌష్టికారాన్ని అందించుటకు అధికారులు చొరవ చూపాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లను సరఫరా చేయాలని కోరారు. బరువు తక్కువతో జన్మించిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్ అధికారుల కృషిని కొనియాడారు. స్త్రీ ,శిశు సంక్షేమశాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాల్లో లబ్దిదారుల గణాంకాలు వాస్తవ రూపంలో అమలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎన్ ప్రేమ్ కరణ్ రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు, మర్రిగూడ జెడ్పీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, కేతేపల్లి జెడ్పీటీసీ స్వర్ణలత, దామరచర్ల జెడ్పీటీసీ లలిత , గుర్రంపోడు జెడ్పీటీసీ సరిత, తిరుమలగిరి సాగర్ జెడ్పీటీసీ సూర్యపాష నాయక్, జిల్లా ఐసీడీఎస్ అధికారులు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -కేతపల్లి



ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లోతు మారయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాస్‌కు ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు రోజుకి 600రూపాయలు వేతనంచెల్లించాలి, 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను ఇతర ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య, మండల నాయకులు వంగూరి వెంకన్న, మండల కమిటీ సభ్యులు పెరుక మల్లయ్య ,వీరబోయిన సౌడయ్య పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : ఏఓ

నవతెలంగాణ- డిండి



నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏఓ నాగేశ్వరరావు అన్నారు. గురు వారం మండలంలో గల విత్తనాల డీలర్ల దుకాణాలను తనిఖీచేశారు. చేశారు. ఈ సందర్భంగా డీలర్లు అందరూ పత్తి విత్తనాల ప్యాకెట్లను ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని, పత్తి విత్తనాలు కొన్న రైతుల వివరాలు రికార్డులో నమోదు చేసి ఉంచాలని డీలర్ల కు సూచించారు. లైసెన్స్ ఉన్న డీలర్స్ వద్ద నే పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు ప్రజల దృష్టికి వస్తే మండల వ్యవసాయ అధికారికి తెలపాలన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ- చింతపల్లి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌కు గిరిజన మంత్రి ఇచ్చినట్లయితే దేవరకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తారని గండు వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన చింతపల్లి మండలంలోని ఎంమల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలుపు పొందుతారని, . గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారని, ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని రెడ్డి సామాజిక వర్గాన్ని ఓడించాలని , బాలు నాయక్ ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మానం మల్లన్న తప్పకుండా విజయం సాధిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదయ్య గౌడ్, బోయపల్లి పర్వతాల గౌడ్, బాడిగ రవి గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను సన్మానించాలి

- బంజారా ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన, ఉద్యమాన్ని ఉధృతం చేసి ముందుకు నడపిన తెలంగాణ ఉద్యమకారులను, రాష్ట్రసాధన కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలను తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం రోజు జూన్2న ఘనంగా సన్మానించి గౌరవించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం మిర్యాలగూడలో విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి అమరుల త్యాగం, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి దోహదపడిందన్నారు.అలాంటి వారిని రాష్ట్రం సిద్ధించాక విస్మరించారని పేర్కొన్నారు.కొత్త ప్రభుత్వంలోనైన అలాంటి ఉద్యమకారులు,అమరుల కుటుంబాలను గుర్తించి సన్మానించి గౌరవించాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యమకారులను గౌరవించాలని కోరారు.

రైతులకు సరిపడా విత్తనాలు సిద్ధం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలో ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించి పచ్చిరొట్ట విత్తనాలైన జనుము ,జీలుగ విత్తనాలు పీఏసీఎస్ తాటికల్‌లో సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని నకిరేకల్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రామారావు తెలిపారు. జీలుగ 30 కేజీల బ్యాగ్ రూ.1116లు,జనుము 40 కేజీల బ్యాగ్ రూ.1448లని చెప్పారు. మండలంలో జీలుగ 61.8 క్వింటాలు, జనుము-11.60 క్వింటాలు, పత్తి 25 వేల 255 పాకెట్స్, వరి విత్తనాలు 451 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.డి.జానిమియా, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ. లింగయ్య, నాగరాజు, హిదాయతుల్లా, బి.టి.ఎం. విక్రమ్ సందీప్ పాల్గొన్నారు.

టౌన్ షిప్‌ను ప్రారంభించిన జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి

నవతెలంగాణ-పెదవూర



మండల కేంద్రంలో నాగార్జున సాగర్ గుంటూరు, కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి పక్కన స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా 8 ఎకరాల 23 గుంటల విస్తీర్ణం లో ఏర్పాటు చేసిన లక్ష్మి చంద్ర టౌన్ షిప్ ను, పిటిసిపీ లే అవుట్లను గురువారం జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంచారు. టౌన్ షిప్ కరపత్రాలను విడుదల చేశారు.ఈసందర్భంగా లక్ష్మిచంద్ర టౌన్ షిప్ ఛైర్మెన్ బోయ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి వాస్తు పద్దతిలో లే అవుట్లను తయారు చేశామన్నారు. ముందుగా ప్లాట్స్ బుక్ చేసుకున్న వారికీ రాయితీ ఇస్తున్నామన్నారు. 20 రోజుల వరకు ఈ రాయితీ కొనసాగుతుందని తెలిపారు. అనంతరం కర్నాటి లింగారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు పుచ్చకాయల రమణారెడ్డి, సీనియర్ నాయకులు ఊరె వెంకన్న,కర్నాటి వెంకట్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి,జనారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | మే 31, 2024 | www.navatelangana.com

అనాథలు, వృద్ధులకు అన్నదానం



నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని ముకుందాపురం ఇందిరా అనాథ, వృద్ధాశ్రమంలో గురువారం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదాత నారపరాజు నరసింగరావు, ఉమామహేశ్వరి దంపతులను ఫౌండేషన్ చైర్మెన్ పందిరి నాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత నర సింగరావు, ఫౌండేషన్ సెక్రెటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారు యస్ యస్ రావు, ఫౌండేషన్ సభ్యులు పనస నాగేశ్వర రావు, ఇంద్రశేఖర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, రామకృష్ణ, నాగరాజు, భవ్యసత్య సాయి సేవాసమితి సేవాదళ్ సభ్యుడు ఎర్రపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

విత్తన డీలర్లకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం విత్తనాల డీలర్లకు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు అమ్మేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రిజిస్టర్ల మెయింటెనెన్స్‌పై సూచనలు ఇచ్చారు. రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మడం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా బిల్ రసీదును తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు భవస్, ఝాన్సీ, శ్రావ్య మరియు విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఉపాధి కల్పన

- ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం
- త్వరలో మహిళా శక్తి పాలసీ
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయా

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం మెరుగైన శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. జూన్ 12న ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను విద్యార్థులు ధరించి పాఠశాలకు హాజరు కావాలని కోరారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారన్నారు. సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల



ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. త్వరలో మహిళా శక్తి పాలసీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల లో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కటింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడీమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందన్నారు. తదుపరి మహిళలు కుడుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసినందుకు మహిళను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాల్లో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామని అలాగే మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయం లోపు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందే దిశగా మెరుగైన శిక్షణ కల్పిస్తామని అలాగే ఎక్కడ కూడా రాజీ పడకుండా నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పునఃప్రారంభం నుండి నూతన దుస్తులు ధరించి వచ్చే విధంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మధుసూదన్ రాజు, సి.ఈ. ఓ అప్పారావు, డీఈఓ అశోక్, మిషన్ భగీరథ సీఈ వెంకటేశ్వర్లు ఏపీడీ సురేష్ కుమార్, ఎంపీడీఓ హసీం, ఏఈ రవికుమార్, ఎంపీఓ సంజీవ్, ఏపీఎం మంజుల ,సీసీ లు చందు, సుధాకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నకిలీ పత్రాలతో పాఠశాల నిర్వహణ !

- ఆర్టీఐతో వెలుగులోకి వచ్చిన వైనం
- నోటీసులు జారీ చేస్తామంటూన్న అధికారులు

నవతెలంగాణ-చింతలపాలెం

నకిలీ పత్రాలతో పాఠశాలను నడుపుతున్న విషయం మండల కేంద్రంలో ఆలస్యంగా ఆర్టీఐ ద్వార వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని శీత మెమోరియల్ పాఠశాల యాజమాన్యం నకిలీ ధృవపత్రాలతో ప్రభుత్వ అనుమతి పొంది పాఠశాలను నిర్వహిస్తున్నారని తేలింది. గత రెండు నెలల క్రితం విరంరెడ్డి సంజీవరెడ్డి శీతా మెమోరియల్ పాఠశాల అనుమతుల గురించి సమాచార హక్కు రక్షణ చట్టం ద్వార పోరాటం జరిగింది. అయితే ప్రభుత్వ పరంగా అనుమతులు పొందేందుకు చింతలపాలెం గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బిల్డింగ్ కట్టి దాన్ని కవర్ చేసేందుకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తయారు చేయించారని ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చింది. గతంలో గ్రామస్తులు తక్కువ ఫీజుతో విద్యను అందించాలని ధర్నా చేపట్టారు. తద్వార అంజని పరిశ్రమ ద్వారా ఉచిత విద్యను అందించాల్సి వస్తుందని తెలుసుకున్న శీతా మెమోరియల్ పాఠశాల యాజమాన్యం అప్పటి వరకు అంజని పరిశ్రమ ఎండీ వెంకటపతి రాజు పేరుతో ఉన్న పాఠశాల ల్యాండ్ లీజుకు ఇస్తున్నట్లు ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ థామస్ పేరు మీద లీజు డాక్యుమెంట్ తయారు చేయించారు. మొదట్లో పాఠశాల యాజమాన్యం మొదటి భవనంను నిర్మించి, అనుమతులతో పాఠశాలను నడిపారు. అనంతరం విద్యార్థుల సంఖ్య పెరగడంతో దానికి అనుగుణంగా సెక్షన్‌లు పెంచడం కోసం రెండవ భవనం అనుమతులు లేకుండా నిర్మించారు. 2012 నుండి ఇప్పటివరకు చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం కార్యదర్శులు ఎవరూ కూడా నోటీసులు ఇవ్వలేదు. 2019లో హడావుడిగా గత పాలకుల నుండి నో అబ్జక్షన్ సర్టిఫికెట్‌ను పాఠశాల యాజమాన్యం పొందినది. ఈ తతంగం అంతా కూడా గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తెలియకుండా గ్రామపంచాయతీ నుండి నో అబ్జక్షను సర్టిఫికెట్ పొందారు. పాఠశాల భవనానికి అనుమతులు ఉన్నాయా లేవా అని విద్యాశాఖ అధికారులు కూడా ఆరా తీయకుండా చోద్యం చూశారు. ఈ తతంగం అంతా బయట పడగానే.. పాఠశాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేస్తామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.

ఎమ్ఈఓ సైదా నాయక్ వివరణ..

శీతా మెమోరియల్ పాఠశాల పై వచ్చిన ఆరోపణలపై ఎమ్ఈఓ సైదా నాయక్‌ను వివరణ కోరగా రెండు రోజుల్లో విచారణ జరిపి అనుమతులు లేకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఎద్దుల మృతిపై విచారణ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలములోనీ మట్టపల్లి కృష్ణానది వంతెన చెక్ పోస్ట్ వద్ద కంటెయినర్‌లో పశువులను అక్రమ రవాణా చేస్తుండగా ఎద్దులు మృతి చెందిన ఉదంతంపై గురువారం ఘటనా స్థలాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ అసోద కుమారస్వామి పరిశీలించారు. గోశాలలో చికిత్స పొందుతూ మరణించిన ఎద్దును పరిశీలించి సంఘటన వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నామని సమగ్ర నివేదికను తయారుచేసి అందిస్తామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామన్నారు. పశువుల రవాణాలో, పశురవాణా నియంత్రణ నియమావళి అతిక్రమించి ఎవరైనా పశువుల్ని తరలిస్తూ కనిపించినా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహించాలని సూచించారు. వీరివెంట జిల్లా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య, మఠంపల్లి, హుజూరనగర్ చింతలపాలెం మండలముల పశువైద్యాధికారులు శుష్మ, శ్రీనివాసరెడ్డి, రమేష్ నాయక్, మధు తదితరులు పాల్గొనారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన

- స్లాట్ బుక్ చేసుకున్నా ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చేయలేదని ఆరోపణ
- స్లాట్‌కు డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఆరోపణ
- ఎమ్మార్వోకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

నవతెలంగాణ కోదాడరూరల్

స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా అలా చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ.. గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు అనంతగిరి మండలం రైతులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి గ్రామానికి చెందిన రైతు సైదులు, శాంతినగర్ గ్రామానికి చెందిన రైతు పిచ్చమ్మ మాట్లాడుతూ.. మండలంలోని శాంతినగర్, త్రిపురవరం, అనంతగిరి మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు ధరణిలో ఉన్న భూమిని స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయాలని ఎమ్మార్వో వద్దకు వెళ్లగా మీరు నోటరీ తీసుకురావాలని, ఆర్ఐ రిపోర్టు కావాలంటూ, పేచిలు పెడుతూ కార్యాలయం చుట్టూ గత మూడు రోజులుగా తిప్పిస్తున్నాడని వారు వాపోయారు. స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనను తుంగలో తొక్కి ఒక్కొక్క స్లాట్‌కు 10వేల రూపాయలు లంచంగా అడుగుతున్నారని సదరు రైతులు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. ఎమ్మార్వో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే విషయమై తనపై అధికారి ఆర్డీవో దృష్టికి



తీసుకువెళ్లినా.. ఆర్డీవో సైతం సదరు ఎమ్మార్వోపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే రైతులకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలు ఇచ్చినా ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని వారు ఆరోపించారు. పైగా ఆర్డీవోకి తనపై ఫిర్యాదు చేస్తారా మీరు కలెక్టర్ వద్దకు వెళ్లినా సీఎం వద్దకు వెళ్లినా తాను అక్కడ ఏం చెప్పానో అదే జరుగుతుందని చెబుతూ రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీంతో విసుకు చెంది నిరసన కార్యక్రమం చేపట్టినట్లుగా వారు తెలిపారు. సుమారు రెండు గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం కార్యాలయంలోని అధికారులు బయటికి వచ్చి సదరు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం వారికి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయడంతో నిరసన విరమించారు.



సబ్సిడీపై జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం

- వ్యవసాయ సహాయ సంచాలకులు మార్తి రాజగోపాల్ రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈ వానాకాలం సీజన్‌కి రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు కోదాడ, కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీలో) అందుబాటులో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజగోపాల్ రావు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఏఈఓను సంప్రదించి పర్మిట్ స్లిప్ తీసుకొని సొసైటీలో విత్తనాలు తీసుకోగలరు అని తెలిపారు. 30 కేజీల బస్తా పూర్తి ధర 2,790 ప్రభుత్వ సబ్సిడీ రూ.1,674 సబ్సిడీ పోను రైతు చెల్లించాల్సిన ధర రూ.1,116 మాత్రమే. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పాలెం రజనీ, సొసైటీ సీఈఓలు వెంకటేశ్వర్లు, జానిమియా, రైతులు బొల్లు ప్రసాద్ పాల్గొన్నారు.



విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో గురువారం వ్యవసాయ శాఖ పోలీసులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. షాపుల్లోని వివిధ రకాల విత్తన బ్యాగులను పరిశీలించారు. లేబుళ్ల ప్యాకింగ్ విత్తన కంపెనీ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన డీలర్లు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని సూచించారు. పత్తి, మిర్చి, కూరగాయలు పండించే రైతులు విత్తన కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ వెంకన్న, ఎఎస్ఐ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని గురువారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నర్సరీలను పల్లె ప్రకృతి వనాలను డంపింగ్ యార్డులను స్మశానవాటికలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులైన ఈ పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డులు నర్సరీలు స్మశాన వాటికలు ఏ విధంగా ఉన్నాయో ఎలా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు తెలుసుకుంటున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా గరిడేపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన పంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేశారు పల్లె ప్రకృతి వనాలను కాపాడాలన్నారు. నర్సరీలను హరితహారం కోసం సిద్ధం చేయాలన్నారు మొక్కలను పరిరక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత గౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది రావుల వెంకన్న గౌడ్ సూదిరెడ్డి నర్సిరెడ్డితో పాటు ఉన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ

- జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

సీఐటీయూ ఆవిర్భావం నుండి నేటి వరకు కూడా సంఘటిత, అసంఘటిత



సూర్యాపేటలో..

కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని, అందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆ సంఘం54 వ ఆవిర్భవ దినోత్సవాన్ని పునస్కరించుకొని గురువారం స్థానిక కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు యం.రాంబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1970లో ఐక్యత-పోరాటం నినాదంతో యూనియన్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. అనేక పోరాటాలు రూప కల్పన తో కార్మిక వర్గం విజయాలు సాధించిందన్నారు. ప్రభుత్వాలు విద్యా వైద్యంను ప్రయివేట్ పరం చేయడం వలన కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తుల కోసం నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మేకనబోయిన శేఖర్, వి సాయికుమార్, సిడబ్ల్యూసి హమాలీ నాయకులు బాలరాజ్, శ్యామ్, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు ఓగోటి దశరథ, శివ, మురళి, ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ విభాగం నాయకులు శ్రీనివాస్, నాగభూషణం, ట్రాన్స్ పోర్ట్ జిల్లా నాయకులు సట్టు యాదగిరి, యల్ఐసి ఏజంట్స్ జిల్లా నాయకులు వెంకట రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల వెంకన్న, జే. నరసింహ రావు, ధనియాకుల శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కార్మికుల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం సీఐటీయూ పోరాటం చేస్తుందని కార్మికులకు అండా సీఐటీయూ జెండానే అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు. గురువారం పట్టణంలోని హమాలీ అడ్డవద్ద సీఐటీయూ 54వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా సీఐటీయూ జండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. సీఐటీయూ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు దేశంలో రాష్ట్రంలో సీఐటీయూ కార్మికుల కోసం కర్షకుల కోసం రాజీలేని పోరాట నిర్వహిస్తుందని, లక్షలాదిమంది సంఘటిత అ సంఘటితరంగ కార్మికుల ఉద్యోగ ఉపాధి కోసం కనీస వేతనాల కోసం పని చేస్తుందని వారన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణల సాక్షిగా అనేక ప్రభుత్వాలపైన కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక చట్టాలను రద్దు చేసిందని వారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్మికుల కుటుంబాలను వీధిల పాలు చేసిందని వారన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి బ్యాంకు ఎకౌంటు రూ. 15 వేలు వేస్తానని వాగ్దానం ఇచ్చి నేటికీ అమలు చేయలేక పోయిందని ఇట్లాంటి ప్రభుత్వాలపైన కార్మికులు ఐక్య ఉద్యమాలు



కోదాడ రూరల్‌లో..

నిర్వహించాలని వారన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని వారన్నారు. కార్మికుల కోసం దేశవ్యాప్తంగా సీఐటీయూ కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తుందని సీఐటీయూ జెండా కార్మికులకు అండా అని వారన్నారు.ఈ కార్యక్రమంలో మన్యం లింగయ్య, గడ్డమీద శ్రీను, వెంకన్న, సైదులు, లింగమూర్తి, ప్రసాదు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి :కార్మిక వ్యతిరేక బీజేపీని కట్టడి చెయ్యాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సీఐటీయూ జిల్లా నాయకులు యస్‌కె యాకుబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1970లో సీఐటీయూ ఆవిర్భవించి నేటికీ 54



గరిడెపల్లిలో..

సంవత్సరాల అయిందని నాటినుండి నేటి వరకు కార్మికుల పక్షాన ప్రజా సమస్యల ఎజెండాగా తీసుకొని పనిచేస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులకే కాదు అన్ని వర్గాల ప్రజలకు మొత్తం దేశానికి ద్రోహం చేస్తుందని అన్నారు ఈ దేశంలోని శ్రామిక ప్రజలందరూ ఒకటావ్వాల్సిన అవసరం ఉంది అని అన్నారు ఒకటే నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా నిజమైన సాధికారత కోసం ఐక్య పోరాటాలు కొనసాగించటానికి ఇది అనువైన సమయం అని అన్నారు విభజన శక్తులను ఎదురిస్తూ శ్రామిక వర్గ ఐక్యతను కాపాడటంలో సిఐటియు ముందంజలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పరిశ్రమలను లూటి చేస్తుందని అన్నారు కార్మికుల సొమ్మును బడా పెట్టుబడిదారులకు తోచిపెడుతుందని అన్నారు అందుకే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. రాబోవు రోజుల్లో పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ



హుజూర్‌నగర్ టౌన్..

కార్యక్రమంలో కందుల వెంకన్న జూలకంటి బిక్షం రెడ్డి సాయి నరసయ్య వెంకన్న రాములు సతీష్ కిషోర్ విద్య నాయక్ రవి శీను లింగారెడ్డి పాల్గొన్నారు.

హుజూర్ నగర్‌టౌన్: సీఐటీయూ ఆవిర్భావం నుండి నేటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై వారి హక్కుల సాధన కొరకు నిరంతరం పోరాటాలు చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం స్థానిక శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శీలం వేణు, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, చల్లా నాగరాజు, ఐతగాని నాగేశ్వరరావు, వెంకట్, సాంబయ్య, రాజు, వెంకట నారాయణమ్మ, సాజిత్, సైదులు, అంజయ్య



మునగాలలో..

తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలో గురువారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక హక్కులకోసం నిరంతరం వారి సమస్యలు పరిష్కారానికి సీఐటీయూ కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకిస్తూ కార్మికుల పక్షాన సిఐటియు నిలబడిం దన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా నాయకులు మైస య్య గౌడ్, జానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేంద్ర బాబు,నాగరాజు, కోల ఆంజనేయులు, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, రేణుక, ఉదయమ్మ పాల్గొన్నారు.

రేపు బట్టుపల్లి శ్రీనివాస్ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

బట్టుపల్లి శ్రీనివాస్ 13వ వర్ధంతిని జూన్ 1న భువనగిరి పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెం బైపాస్ వద్ద ఉన్న స్తూపం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. బట్టుపల్లి శ్రీనివాస్ భువనగిరి పట్టణంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడిన వాడని, వారు చేసిన పోరాటాలు మరువలేవని అన్నారు. పార్టీ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

బెస్ట్‌సేవా గ్రహీతకు ఘన సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరికి ఇటీవల మాతృదేవోభవ పితృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ వారు బెస్ట్ సేవా అవార్డు పొందిన సందర్భంగా ఆయన స్వగృహము నీర్నెములలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఐతరాజు శ్రీనివాస్, వెలిమినేటి మల్లేష్, ముత్యాల స్వామి, బాలకృష్ణ, ముత్యాలు, లింగస్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

- జూన్ 3 నుండి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే

నవతెలంగాణ-భువనగిరి



బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను కోరారు. గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో బడిబాట కార్యక్రమంపై వివిధ శాఖల సమన్వయ కమిటీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూన్ 3 నుండి 19వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైట్ టూ ఎడ్యుకేషన్ విద్యా హక్కులో భాగంగా 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా బడికి వెళ్లాలని, అందుకోసం గ్రామాలలో, హ్యాబిటేషన్లలో పిల్లలను గుర్తించాలన్నారు. దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న వసతులను, పథకాలను, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు, కమ్యూనిటీ పెద్దలకు వివరించాలన్నారు. అంగన్వాడీలలో బడికి వెళ్లే పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. బడిపిల్లల తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించి తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దల సహకారంతో ప్రభుత్వ బడులలో చేర్పించాలన్నారు. మధ్యలో బడి మానేసిన పిల్లలను గమనించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో కలిసి అర్హత కలిగిన తరగతులలో వారిని తిరిగి చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అందచేసే సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అశా, అంగన్వాడీ, స్వయం సహాయక మహిళా సమాఖ్యల సమన్వయంతో ఇంటింటి ప్రచారంతో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని తెలిపారు.

3వ తేదీన గ్రామ స్థాయి డ్రైవ్ చేపట్టి స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో ప్రమాణాలు, ర్యాలీలు నిర్వహించాలని, 4న ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలి. 5 నుండి 10వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే వసతుల పట్ల అవగాహన కలిగించాలి. 11న గ్రామ సభల ఏర్పాటు చేయాలని అన్నారు. 12న విద్యార్థులకు స్వాగత దినోత్సం ఏర్పాటు చేయాలన్నారు. 13 న తరగతుల వారీగా విద్యార్థులు తయారు చేసిన విద్యా ప్రమాణాలకు సంబంధించి పోస్టర్లను, చార్ట్ లను ప్రదర్శించి తరగతి గదులను డెకరేట్ చేయాలని తెలిపారు. 14న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. 15న సహిత విద్య, బాలికల విద్యా దినోత్సవం జరుపుకోవాలన్నారు. 18న డిజిటల్ తరగతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తరగతి వారిగా విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని, మొక్కలు పెంచే బాధ్యతను వారికే అప్పగించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టిన విషయాన్ని ఇంటింటా చదువుల పంట అనే యాప్ గురించి తలిదండ్రులకు తెలియచెప్పాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో పాఠ్య పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఉపాధ్యాయులకు ఇంగ్లీషు బోధనలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలియచెప్పాలని అన్నారు. 19న క్రీడాదినం ఏర్పాటు చేసి విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, పుట్బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించాలని, బడిబాట కార్యక్రమాల లక్ష్యం ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచడమేనని, వారికి నాణ్యమైన విద్య అందించడమేనని, అందుకోసం సంబంధిత శాఖలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. ఎ. కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండల పరిధిలోని నందనం, నమాత్ పల్లి, అనాజీపుర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా విద్యాశాఖాధికారి కే.నారాయణ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో చేసిన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు మరియు లైట్లు అన్ని సౌకర్యాలు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు తిరిగి పాఠశాలల ప్రారంభం నాటికి అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని హంగులతో నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగవర్ధన్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపీసీ చైర్మన్‌లు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో వార్డ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆశ్రమ్ హెడ్ ఆఫ్ సంస్థ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి పరీక్షలు, అవసరమైన వారికి కండ్ల అద్దాలు అందజేశారు. గుండె పరీక్షలు, ఈసీజీ, రక్తము, మూత్రము, షుగర్, బీపీ వంటి అన్ని పరీక్షలకు మందులు సిరప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వడ్డే బిక్షపతి, మాజీ సర్పంచ్ గంధ మల్ల హేలేందర్, గంధ మల్ల జానకిరామ్, వడ్డేమాన్ బిక్షపతి, వడ్డేమాన్ రాములు, రావుల మల్లేష్, ఆశ్రయం సంస్థ డైరెక్టర్ జయరాజు, డాక్టర్ జయంత్, డాక్టర్ సంధ్యారాణి, వర్డ్స్ సొసైటీ డైరెక్టర్ కళ్లెం లక్ష్మీ నరసయ్య, డానియల్, యువకులు కళ్లెం రాజు, కళ్లెం రత్నం, కళ్లెం సామ్సన్, కళ్లెం సొలమోను, గంటపాక రామ్ చరణ్‌లు పాల్గొన్నారు.

టీజేయూ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్

నవతెలంగాణ-మోటకొండూర్



యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మోటకొండూర్ మండల అధ్యక్షులుగా గట్టికొప్పుల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా పాల్గొని వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన మండల కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియామకమైన మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. వారిలో ఉపాధ్యక్షులుగా బోట్ల నర్సింగరావు, కార్యదర్శిగా కొల్లూరు మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా తొండల సతీష్ గౌడ్, సహాయ కార్యదర్శిగా కంది చంద్రకళ, కోశాధికారిగా సయ్యద్ అక్బర్, కార్య వర్గ సభ్యులుగా నవీన్ నాగరాజ, మొహమ్మద్ పాషా తదితరులను ఎన్నుకున్నారు.



దశరథను పరామర్శించిన హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య సుజాత ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జంపాల శ్రీనివాసు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మార్కండేయ దేవాలయం నుండి వలిగొండ ఎక్స్ రోడ్డు వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డుకిరువైపులా ఉన్న పైప్‌లైన్ సరిచేసి ప్రజలకు అనుగుణంగా రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. చౌటుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భూపాల్‌రెడ్డి, బొడిగె



బాలకృష్ణగౌడ్, ముత్యాల హనుమంతరెడ్డి, దేప రాజు, వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాల పత్రిక విడుదల..

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పెరుమళ్ల ఆంజనేయస్వామి దేవాలయం హనుమాన్ జయంతి ఉత్సవాల పత్రికలను గురువారం మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. జూన్ 1న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడిగె బాలకృష్ణగౌడ్, ఉప్పు అంజనేయులు, ముత్యాల భూపాల్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పోలోజు శ్రీనివాస్‌చారి, దేప రాజు పాల్గొన్నారు.



విత్తనాలు, ఎరువుల నాణ్యతపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-మోటకొండూర్

ప్రతి రైతు విత్తనాలు, ఎరువుల నాణ్యత పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అందుకు మండలంలో వ్యవసాయ అధికారులు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఋతుపవనాలు సమీపిస్తుండటంతో ప్రతి గ్రామంలో రైతులను సమీకరించి నాణ్యత గురించి తెలియజేస్తున్నారు. కల్తీ విత్తనాలు, ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ ఐదవ వార్డులో ఆలేటి ఎల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. తక్షణ సహాయంగా వారి కుటుంబానికి యాభై కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుతా సమంత రెడ్డి, జట్ట సిద్దులు, హనుమంతు, అంగిడి ఆంజనేయులు, కందగట్ల నరేందర్, నగేష్, శ్రీధర్, కిషోర్, పాండు, మైసయ్య, శ్రీకాంతు ఎండి బాబా పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆనవాళ్లు లేకుండా కాంగ్రెస్ కుట్ర

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో తెలంగాణ ఉద్యమకారుల ఆనవాలు లేకుండా, తెలంగాణ అస్తిత్వం మీద దెబ్బతీసే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని బీఆర్ఎస్ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ నాయకులు ఉప్పు కృష్ణ గురువారం ప్రభుత్వాన్ని విమర్శించారు. పనికిరాని ఆలోచనలతో తెలంగాణలో కొత్త సమస్యలు సృష్టించవద్దని తెలంగాణ రాష్ట్ర చిహ్నం లోగోలో ఏవైనా సర్దుబాట్లు ఉంటే ఉద్యమకారులతోటి చర్చించే నిర్ణయం తీసుకోవాలని, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లకు లోగోను మార్చి చిహ్నంని తొలగించే అధికారం లేదని ఉప్పు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పాటతో పంచాయతీ పెట్టి లోగో చిహ్నం సమస్యలను ముందుకు తెచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలి తప్పించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం కనిపిస్తుందని స్పష్టం చేశారు. సమైక్యాంధ్ర లోనే తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వాళ్లని కేసులు జైలు అని కూడా లెక్కచేయకుండా అన్ని వదులుకునే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నామని తెలంగాణ ప్రాంతానికి నష్టం చేసి ఏ కార్యక్రమం చేపట్టిన ఉద్యమం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్మికుల పోరాట పతాకం సీఐటీయూ

సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవంలో.. జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరిఅర్బన్..

కార్మికుల పోరాట పతాకం, దేశంలో ఉన్న కార్మికుల ఐక్యత కోసమే సీఐటీయూ ఏర్పడిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. గురువారం సీఐటీయూ 54వ దినోత్సవం పురస్కరించుకొని భువనగిరి పట్టణ, మండల కేంద్రాలలో సీఐటీయూ అనుబంధ సంఘాలైన హమాలీ, భవననిర్మాణ, గ్రామపంచాయతీ, మున్సిపల్ రంగాల వద్ద జెండావిష్కరణలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ 1970లో ఏర్పడిన నాటినుండి నేటి వరకు దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుందనిన్నారు. పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాద విధానాలు శ్రమ విలువను తగ్గించి శ్రమకు తగ్గ కనీస వేతనాలు అమలు చేసే కార్మిక చట్టాలు అమలు పరచకుండా కార్మికుల శ్రమను దోచుకుంటుందనిన్నారు. బీజేపీ ప్రభుత్వం గతంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించడానికి చూస్తున్నదని ఫిక్స్ రూట్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, ఐఆర్ ఫైర్ లాంటి నూతన విధానాలు తీసుకొచ్చారు అనిన్నారు. ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న కార్మిక వర్గానికి కార్మిక చట్టాలు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ఎనిమిది గంటల పని విధానం అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం లింకుగా ఉన్న



యాదగిరిగుట్ట రూరల్..

మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులతో పెట్టి చాకిరి చేయిస్తూ పర్మినెంట్ చేయడం లేదని అన్నారు. కార్మికుల వ్యతిరేక విధానాల పైన కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు బండెల ఎల్లయ్య, రామ్ చందర్, కొండల్, యాదగిరి, నరసింహ, కుమారి, రేణుక, సరళ, ప్రమీల, మంజుల, అండాలు, లక్ష్మీ పాల్గొన్నారు.

కార్మిక ఐక్య ఉద్యమాల సారథి సీఐటీయూ: జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

యాదగిరిగుట్ట రూరల్ : కార్మికవర్గ ఐక్య ఉద్యమాల సారథి, పోరాటాల దిక్సూచి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తెలియజేశారు. గురువారం సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ప్లోసివ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో ఆవిర్భవించిందని నాటినుండి కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా నేటి వరకు 22 సమ్మెలు జరిగాయని కోట్లాదిమంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు అని తెలియజేశారు. 1991లో నాటి ప్రధాని పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టం చేశాయని తెలియజేశారు. వాజ్పేయి ప్రభుత్వం, మోడీ ప్రభుత్వం మరింత స్పీడ్‌గా నూతనర్థిక విధానాలను అమలు చేసిన ఫలితంగా దేశంలో నిరుద్యోగం పెరిగిందని, నిత్యవసర ధరలు రోజు రోజుకు



చౌటుప్పల్ రూరల్..

పెరుగుతున్నాయని, 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చారని విమర్శించారు. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్, డబ్ల్యూటీఎఫ్ షరతులకు లోబడి దేశాన్ని అమ్మకానికి పెట్టారని ఈ దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఆధునిక కార్మిక వర్గం పై ఉందని ఐక్యంగా మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావలసిన గురుతరమైన బాధ్యత మనపై ఉందని తెలియజేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఆరు లక్షల కోట్లు అర్జించాలని టార్గెట్గా నిర్ణయించుకుందని విమర్శించారు. కార్మికుల కనీస హక్కుల గురించి చట్టాల గురించి ఏనాడు ఆలోచించండి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ యజమాన్యాల కోసం 10 లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేసిందని విమర్శించారు. 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రీమియర్ ఎక్స్ప్లోసివ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పుప్పాల గణేష్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు . యాదగిరిగుట్ట పట్టణంలో కొబ్బరికాయ హమాలీల్ అధ్యక్షుడు కంబాల స్వామి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సత్యనారాయణ, యూనియన్ నాయకులు బి వెంకటయ్య, మంగ వెంకటేష్, నగేష్, గంగయ్య, కొబ్బరికాయ మాలి సంఘం జనరల్ సెక్రెటరీ చుక్కల పెద్ద వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరులో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ కార్యాలయంలో గురువారం యూనియన్ అధ్యక్షులు చిగుళ్ల రమేష్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ హాజరై మాట్లాడుతూ సీఐటీయూ విశిష్టత మరియు కార్మిక సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న యూనియన్ అని



వలిగొండలో..

తెలిపారు. ఈరోజు దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులను ఏకం చేసి ఐక్య పోరాటాలు నడుపుతున్న ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. భవన కార్మికుల సంక్షేమ బోర్డులో నిధులను పాలకవర్గాలు పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అట్లాగే ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కూడా జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చీమకుల శ్రీరాములు, బక్క బొందయ్య, కిష్టయ్య, సాయిలు, బిక్షపతి, సాయి పాల్గొన్నారు.

వలిగొండ: సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో గురువారం జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ తూర్పుపల్లి సురేందర్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన నుండి సంఘటిత, అసంఘటిత కార్మికులకోసం నిరంతరం పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికుల సమస్యలు పరిష్కరిచడంలో ముందు భాగం లో సీఐటీయూ ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న కార్మికుల వ్యతిరేకవిధానాలుకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలనాయకులు రాదారపు. మల్లేశం, జన్ని జంగయ్య, మైసొల్లా. వలయ్య, గాడిపల్లి. నర్సింహా, విరస్వామి, ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను జొన్నకంటి దేవయ్య ఆవిష్కరించారు. అనంతరం పాషా మాట్లాడుతూ భారతదేశంలో 1970 మే 30న కలకత్తాలో సీఐటీయు ఏర్పడిందన్నారు. అప్పటి నుండి కార్మికుల



చౌటుప్పల్..

హక్కుల సాధన కోసం సీఐటీయు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తుందన్నారు. పేదల హక్కులు ఎక్కడైతే హరిస్తున్నారో అక్కడ సీఐటీయు ముందుండి పోరాటాలు చేస్తుందని తెలిపారు. కార్మికులు, పేదల హక్కుల కోసం సీఐటీయు ఎనలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, నాయకులు బత్తుల దాసు, గోశిక కరుణాకర్, బొడ్డు రాజు, ఎమ్.డి.ఖయ్యుమ్, అంతటి అశోక్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, కార్తీక్, గువ్వల చంద్రయ్య, పల్లం ఉత్తర్యయ్య, పడమటి కృష్ణారెడ్డి, ఎమ్.డి.ఖాసీమ్, యాదయ్య, శ్రీశైలం, నర్సింహా పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులను అందించాలి



- పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

రైతులకు నాణ్యమైన విత్తనాలను పురుగు మందులను అందించి రైతులను మన్నలను పొందాలని పీఏసీఎస్ చైర్ పర్సన్ జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డిలు అన్నారు. గురువారంమండల పరిధిలోని దిర్శనపెళ్లి అడ్డ రోడ్డు వద్ద అలివాల రమ శ్రీనివాసులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి ఫెస్ట్ లైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపును ప్రారంభించి మాట్లాడుతూ అన్ని సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను అందుబాటులో ఉంచి రైతుల ఆధార అభిమానాలను పొందుతూ దినదినం దుకాణం అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు మెంచు చక్రయ, దరిపెల్లి వీరన్న, మల్లారెడ్డి, సురుగు రామచంద్రయ్య, రఘు, రైతులుపాల్గొన్నారు .

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని ఇదయ్య ఇటీవల మృతిచెందాడు. గురువారం ఆయన దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి. పారిజాత నర్సింహ గౌడ్ పాల్గొని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సుర్యంటి సత్తిరెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వీరేశం, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, కాటం సత్తయ్య, గోలి గణేష్, దేశబోయిన మల్లేష్, రూపని సుధాకర్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్ ,దొండ యాదయ్య ఆరూరి శివ, ఉమ్మేంతల శివకుమార్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిప్పుల కొలిమి



- రోహిణి కార్తెతో ఉక్కిరి బిక్కిరి
- మండే ఎండలతో అవస్థలు పడుతున్న ప్రజలు
- దాహార్తి తో ప్రజల ఇక్కట్లు
- రోడ్లన్నీ నిర్మానుష్యం
- అత్యధికంగా మేళ్లచెర్వులో
- 45.6 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- అత్యల్పంగా తుంగతుర్తి లో 42.5 ఉష్ణోగ్రత నమోదు
- కేరళకు తాకిన నైరుతి రుతుపవనాలు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో మండే ఎండలు నిప్పుల కొలిమిగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు ఆది నుండే దంచి కొట్టాయి. ఉదయం ఎనిమిది గంటలు దాటిందంటే బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. పిల్లలు, వృద్ధుల పరిస్థితి దారుణంగా మారింది. మండే ఎండలను భరించలేక ప్రజలు ఇళ్లకే పరిమిత మవుతున్నారు. గత కొన్ని రోజుల నుండి ఎండ 40 డిగ్రీల నుండి ఏకధాటిగా 45 కు పెరుగుతూ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. రెండు మూడు రోజుల నుంచి 45 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో ప్రజలు అల్లాడిపోయారు. ఈనెల 25 వ తేదీ నుంచి రోహిణికార్తె జొరబడడంతో మండే ఎండలు అధికమయ్యాయి. ఉదయం నుండే ఎండలు నిప్పుల కొలిమిగా మారాయి. మధ్యాహ్నం వరకు ఆ వేడి అధికమై ప్రజలను అతలాకుతలం చేస్తున్నది. పలు అవసరాల నిమిత్తం గ్రామ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు దాహార్తి తో అలమటిస్తున్నారు. పట్టణంలో మాత్రం స్వచ్ఛంద సంస్థలతో పాటు సుధాకర్ పివిసి తరుపున అక్కడక్కడా చలి వేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు కొంత మేరకు ఉపశమనం పొందుతున్నారు. ప్రధానంగా భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. ప్రతి సంవత్సరం ఉష్ణోగ్రతలు పెరిగిపో తున్నాయి. భూభాగం వేడెక్కుతుంది. జిల్లా కేంద్రంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి.

జిల్లాలోని మండలాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే....

మేళ్లచెర్వులో 45.6 అత్యధికంగా ఉష్ణోగ్రత నమోదైంది. అదేవిధంగా పెన్ పహాడ్ లో 45.5, మునగాల లో 45.3, హుజూర్‌నగర్ లో 45.3, మఠంపల్లిలో 45.1, చింతాలపాలెంలో 45.0,అనంతగిరి లో 44.8,చిలుకూరు లో 44.8,మోతె లో 44.6, నూతన్‌కల్ 44.5,పాలకీడ్‌లో 44.5,



చివ్వేంలలో 44.5, నడిగూడెంలో 44.3, గరిడేపల్లిలో 43.9, ఆత్మకూరు యస్‌లో 43.7, నాగరంలో 43.5, మద్దిరాలలో 43.4, నేరేడుచర్లలో 43.1, జాజిరెడ్డి గూడెంలో 43.0, తిరుమలగిరిలో 42.5, అత్యల్పంగా తుంగతుర్తిలో 42.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. భుత్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సరైన ఫలితాలు రాక అటవీ శాతం తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో అటవీ శాతం 5.88 శాతం కూడా లేకపోవడం గమానార్హం. దీంతో పర్యావరణ విపత్తులు తలెత్తుతున్నాయి. అదే విధంగా వర్షపాతం తగ్గి భూగర్భంలో జలాలు పడిపోతున్నాయి.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం విస్తరించడంతో సూర్యుడి కిరణాలు భూమిని చేరకుండా సీసీ రోడ్లకు చేరుకున్న వేడి భూమిలోకి వెళ్లకపోవడంతో ఉష్ణోగ్రత పెరుగుతుంది. గతంలో మట్టి రోడ్లు ఉండేవి. అందుకనుగుణంగా వర్షం పడగానే వర్షపు నీరు మట్టిలోకి ఇంకి చల్లగా ఉండేది. కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ ,హుజూర్‌గర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో అత్యధికంగా ఏసీలు వినియోగిస్తున్నారు. స్థోమత కలిగిన వారు ఏసీలు పెట్టడంతొ కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాగా రోహిణీ కార్తెలో ఎండల వేడిమికి రోళ్ళు కూడా పగులు తాయనే సామెత ఉన్న విషయం విదితమే.ప్రస్తుతం పరిస్థితులు చూస్తే ఇప్పుడు అదే జరిగేటట్లుగా కనిపిస్తుంది. ఎండల వేడిమి ప్రజలను ఠారెత్తిస్తోంది. అదే విధంగా ఎండలు మండి పోతుండడంతో జనం ఉదయం నుండి బయటకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో పట్టణాల్లోని ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. వ్యాపార సంస్థలన్నీ ప్రజలు లేక బోసిపోతున్నాయి. ఇంకా కొన్ని రోజుల వరకు రోహిణి కార్తె ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు ప్రజలు, పిల్లలు అధికంగా ఇంట్లో ఉండాలని అత్యవసర పనులపై బయటికి వెళ్ళితే అందుకు అనుగుణంగా రక్షణ దుస్తులు ధరించాలని వైద్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వడదెబ్బ తలగకుండా అప్పుడప్పుడు ఓఆర్ఎస్ పాకెట్ల పొడిని నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మండుతుండటంతో ప్రజలు సతమతమవుతున్నారు. అదే విధంగా ఇంట్లో ఏసీలు వేడెక్కుతున్నాయి. ఇంట్లో, బయట వేడిమితో తట్టుకోలేక వృద్ధులు, చిన్నారులు అల్లాడుతున్నారు. గురువారం కేరళలో నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయని నిపుణులు పేర్కొంటున్నారు. నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ 1-4 తేదీల మధ్య కేరళ తీరాన్ని తాకుతాయి. కానీ ఈ సారి ముందుగానే తాకాయి. ఆ తర్వాత నైరుతి రుతుపవనాలు దేశంలోని పలు రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయి.తెలుగు రాష్ట్రాల్లో మరో నాలుగు రోజుల్లో ప్రవేశించే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ తెలిపింది. కేరళలోకి ప్రవేశించాక నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు కదులుతాయి.ఆడప దడప వచ్చే తుఫాన్ ప్రభావం వల్ల వాతావరణము చల్ల బడుతుంది. కాగా జూన్ 8న మృగశిర కార్తె సందర్భంగా తొలకరి జల్లులు పడే అవకాశాలు ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రజలు మృగశిర కార్తె రాక కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- సీఐ శ్రీను నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి



నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీను నాయక్ హెచ్చరించారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని పలు విత్తన షాపులను మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ,తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు విత్తన డీలర్లు విత్తనాల పర్మిషన్ ఉన్న కంపెనీ నుండి మాత్రమే తీసుకోవాలని, సీడ్ లైసెన్స్ కొనుగోలుదారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరల పట్టిక, రైతులకు కనిపించే విధంగా ఉండాలని బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. అదేవిధంగా నిషేధిత విత్తనాలను ఎవరైనా అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాల విక్రయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అందులో భాగంగా ప్రతి విత్తన దుకాణదారు నాణ్యమైన విత్తనాలను రైతులకు అమ్మకం చేసి కచ్చితంగా రసీదు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా అధికంగా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్యాకింగ్ లేని విత్తనాలను సీజ్ చేసి పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కష్టించి పంట పండించే రైతన్నకు విత్తన వ్యాపారులు మంచి విత్తనాలను అమ్మకం చేసి అండగా నిలవాలని సూచించారు. నియోజకవర్గ కేంద్రంలోని పలు పత్తి విక్రయ కేంద్రాల్లో రికార్డులను వారు అమ్మకం చేస్తున్న విత్తనాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన షాపుల యజమానులు పాల్గొన్నారు.

రోజుకు రూ.150 తో కుటుంబాలను పోషించుకోవడం ఎలా..?

- కొలతలతో సంబంధం లేకుండా రూ. 300 చెల్లించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉపాధిహామీల పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి రూ.130 నుండి 150 వస్తే ఎట్లా తమ కుటుంబాలను ఎట్లా పోషించుకుంటారని వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం గండమళ్ళ రాములు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'ురువారం తిప్పర్తి మండల పరిధిలోని పలు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను అధ్యయనం చేసారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొలతలతో సంబంధం లేకుండా కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన చట్ట ప్రకారం రూ.300 చెల్లించాలని, ఉపాధి పని దినాలు సంవత్సరానికి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంటు, మంచినీళ్లు, మెడికల్ కిట్టు, ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకటి లింగయ్య, పోకల శశిధర్, వేణు, రాములమ్మ, మల్లమ్మ, ఝాన్సీ, లక్ష్మమ్మ, సైదులు, పాల్గొన్నారు.

డ్రగ్స్ ,గంజాయి మత్తులో యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



యువత విద్యార్థులు డ్రగ్స్ గంజాయి మత్తులో తన జీవితాలను నాశనం చేసుకోవద్దని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ కోరారు. గురువారం ఆ సంఘం కనగల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక వేముల నాగయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యార్థుల లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ గంజాయి అమ్ముతూ వారి జీవితాలను నాశనం చేసుకుం టున్నారన్నారు. దేశానికి భావి మార్గదర్శకాలుగా ఉన్న యువత డ్రగ్స్ గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక కమిటీ వేసి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల కార్యదర్శి ఎండి.అక్రమ్ నాయకులు పులిపలుపుల శివ, వంగూరి ప్రశాంత్, బోల్లం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గుట్కాలను విక్రయిస్తే చర్యలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వం గుట్కా, తంబాకు, రాజా ఖైని లాంటివాటిని నిషేధించిందని, వాటిని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.బుధవారం సాయంత్రం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పలు కిరాణం షాపులపై దాడులు నిర్వహించి షాపులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుట్కాలను నిషేధించిందని అన్నారు ఎవరైనా విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.

నేడు మారోజు వీరన్న వర్ధంతి



నవతెలంగాణ-నూతనకల్

నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మారోజు వీరన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ చామకూరి నరసయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ వర్ధంతి సభకు విద్యార్థులు, మేధావులు మారోజు వీరన్న అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల వెంక రెడ్డి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ లూనావత్ నాగేందర్ నాయక్ నకరికంటి చిరంజీవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

నేడు మండల పరిధిలోని ఏపూరు బొప్పారం సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మరమ్మతులు ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ గౌతం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని రైతులు గమనించాలని పేర్కొన్నారు.

'తీన్మార్ మల్లన్న గెలుపు కాయం'

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ పట్ట బద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని మున్నూరు కాపు సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యేలుగల అంజయ్య మండల కేంద్రంలో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సభ్యులు ఎలుగల వెంకటేష్, ఎలుగల భూపతి తదితరులు పాల్గొన్నారు.

నేవి ఆఫీసర్ సందీప్ రెడ్డి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నరసింహపురం గ్రామానికి చెందిన నేవి అధికారి మారెడ్డి సందీప్ రెడ్డి కర్ణాటక రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మోదినిగూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పగడాల సైదులు, నాయకులు బీరవోలు శేఖర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. అంతకుముందు నకిరేకల్ పట్టణంలో గంధసిరి విజయ ఏర్పాటు చేసిన తేజస్విని డ్రెస్సెస్ దుకాణాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




నవతెలంగాణ-చండూరు

ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం తన కూతురు కోడి శృతి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో కేక్ కట్‌చేసి నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, గాంధీజీ ఫౌండేషన్ సభ్యులు రావిరాల గణేష్, రావిరాల రమేష్, కోడి ప్రీతి, ఇరిగి వెంకటేశం, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఏలె చంద్రశేఖర్, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఆలేరుటౌను



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని, ఆలేరు టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఖలీల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేతృత్వంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.

గుట్కా ,పాన్ మసాలాలపై నిషేధం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజల మెరుగైన ఆరోగ్యాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ద్వారా గుట్కా పాన్ మసాలాలపై నిషేధం విధించింది అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తంబాకు, పొగాకు, నికోటిన్, గుట్కా పాన్ మసాలాలపై నిషేధం విదించబడిందన్నారు. రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డాక్టర్ దాసరి హరిచంద్ర ద్వారా ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వీటి తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తిస్థాయిలో నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. సచెట్లు, పౌచెస్, కంటైనర్స్, తదితర ఏ రూపాల్లోనైనా ప్యాక్ చేసినవి ఏడాది పాటు నిషేధించబడ్డాయన్నారు.

6,7తేదీల్లో సీపీఐ(ఎం) శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-నూతనకల్



జూన్ 6 ,7తేదీల్లో మండల కేంద్రంలోని కామ్రేడ్ తోట్ల మల్సూర్ స్మారక భవనంలో జరిగే సీపీఐ(ఎం) శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండల పరిధిలోని పార్టీ కార్యకర్తలకు, సభ్యులకు జరిగే శిక్షణా తరగతులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ,మండల కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, కల్లేపల్లి భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

'ఆవిర్భావ దినోత్సవం జరిపే అర్హత సీఎంకు లేదు'

- ఓయూ విద్యార్థి నాయకుడు అవినాష్ బాలెంల

నవతెలంగాణ-అడ్డగూడూరు



తెలంగాణ ఉద్యమ ద్రోహి రెవంతరెడ్డి అని, ఆయనకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించే అర్హత లేదని ఓయూ విద్యార్థి నాయకులు అవినాష్ విమర్శించారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఆంధ్ర నాయకుల పంచన చేరి, ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడ్డి అని, ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై గన్ను ఎక్కు పెట్టిన వ్యక్తి, ఉద్యమ ద్రోహి ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జరిపితే, తెలంగాణ అమరుల వీరుల ఆత్మలు ఘోషిస్తాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, అమరవీరుల కుటుంబాల చేతుల మీదుగా ఈ దశాబ్ది ఉత్సవాలు జరగాలని పిలుపునిచ్చారు.

పకడ్బందీగా రాష్ట్రావిర్భావ దినోత్సవ ఏర్పాట్లు

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అధికారులకు సూచించారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన అన్ని శాఖల అధికారులతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదీన ఉదయం 9.00 గంటలకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతకవిష్కరణ జరుగుతుందని, అంతకు ముందు భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

- సీపీఐ, రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అని సీపీఐ నాయకులు, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం, యాదగిరిగుట్ట మండలంలోని మల్లిగూడెం, చోల్లేరు గ్రామాల సమీపంలోని ఐకేపీ సెంటర్లో ఉన్న ధాన్యం నిల్వలను సీపీఐ, రైతు సంఘం నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్ల ద్వారా మిల్లర్లు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, మల్లిగూడెం సెంటర్లో వడ్ల నిల్వలు ఉండడం వలన వర్షాలు పడితే ధాన్యంతడిచి మొలక వచ్చే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ఇంకా ఐకెపి సెంటర్ల వద్ద ఉంచడం ఆందోళనకరమని ఈ ధాన్యాన్ని మిల్లర్లు తక్షణమే కొనుగోలు చేసి ఇక్కడ నుంచి తరలించాలని, వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, దీనికొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, వెంకటేష్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై ఇచ్చుటకు ఎటువంటి కొరత లేకుండా చూడాలని నకిలీ విత్తనాలను అరికట్టడం కొరకు ప్రత్యేక అధికారులను నియమించేలా చూడాలని, నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టాలని కోరారు. ఈ ప్రతినిధి బృందం లో సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, రైతు సంఘం నాయకులు మీసాల దాసు, బోదాసు స్వామి, లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముద్రలతో కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ -చింతపల్లి

తెలంగాణ రాష్ట్ర ముద్రలతో, కాలయాపన చేయకుండా ముందుగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాల మానాడు రాష్ట్ర నాయకులు, బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుడు తెలంగాణ మార్చిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని, బీఆర్ఎస్ పరిపాల నుండి విముక్తి అయి ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, వీరు దేశాన్ని అమ్మేయాలని చూస్తున్నారని వారు ఎద్దేవా చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు ప్రభుత్వం నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మేటి డాన్ శీను, ఎక్కుల జంగయ్య , రాజు రవీందర్ తదితరులు ఉన్నారు.

అన్నదానం.. పుణ్యకార్యం

టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



అన్నదానాలు పుణ్య కార్యాలు అని టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లబండగూడెం సాయి మందిరంలో దాత అడ్వకేట్ మేకల వెంకట్రావు ప్రమీల దంపతులు కుమార్తె ఎన్నారై సుధీరెడ్డి నవీన్ కుమార్ దివ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి గురువారం గుడిలో అన్నదానం చేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, చంద్రకళ, సుజాత, సంగీత, కుమారి, దేవాలయ అర్చకులు సాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో వచ్చే జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన అదనపు కలెక్టర్ సి హెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9వ తేదీన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటీరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , తాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని ఆదేశించారు. అదనపు ఎస్పీ నాగేశ్వర రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జూన్ 3 నుండి 19 వరకు చేపట్టే బడిబాట బ్రోచర్ ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, యస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కో ఆర్డినేటర్ డా" వెంకటేశమ్, డి.ఈ. ఓ అశోక్, ఏ ఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు ఒంటరిగా గడపవద్దు

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల

నవతెలంగాణ-కోదాడరూరల్



విశ్రాంత ఉద్యోగులు ఇంటి వద్ద ఉండి ఒంటరిగా గడపవద్దని సంఘ కార్యాలయంలో సభ్యులందరితో ఆనందంగా ఆటపాటలతో గడపాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ముందుగా అందరితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటరిగా బాధపడుతూ దిగాలుగా ఉంటే అనేక వ్యాధులు చుట్టుముట్టి వృద్ధాప్యంలో వేధిస్తాయని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంఘ కార్యాలయానికి వచ్చి ఇక్కడ జరిగే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలల్లో పాల్గొనడం వలన బాధలన్నీ మరిచిపోయి తోటి వారితో సంతోషంగా ఉంటే వ్యాధులు దరి చేరకుండా ఆయుష్షు మరింత పెరుగుతుందన్నారు. అనంతరం చైర్ పర్సన్ సామినేని ప్రమీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, పొట్ట జగన్మోహన్ రావు, గడ్డం లక్ష్మీనరసయ్య, విద్యాసాగర్, అమృతా రెడ్డి, ఖలీల్ అహ్మద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

- రైతులు ఆందోళన చెందొద్దు
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లాలోని పత్తి ఇతర పంటల విత్తనాలకు ఇలాంటి కొరతలేదని రైతులకు కావలసిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. గురువారం ఏడిఏ, ఎంఏఓ, ఏఈఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ రైతులకు ఇబ్బంది జరగకుండా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో డీలర్ల నుండి తప్పక రసీదు పొందాలని తెలిపారు. ఎవరైనా డీలర్లు అవకతవకలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఉన్న విత్తన డీలర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, గ్రౌండ్ స్టాక్ నిలువల ధ్రువీకరణ చేయాలని సూచించారు. 50 ప్యాకెట్ల కంటే ఎక్కువగా విత్తనాలు కొనుగోలు చేసిన రైతు వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. బిజీ టు ప్రైవేట్ హైబ్రిడ్ కూడా ఒకే రకమైన నాణ్యత ప్రమాణాలు కలిగి ఉంటాయి. అందువల్ల రైతులు అందుబాటులో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయాలని, రైతులకు రైతు వేదిక ద్వారా సమావేశపరచి అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో విత్తనం సెల్ ఏర్పాటు చేశామని, ఇబ్బంది ఉన్న వారు 7288800023 ను సంప్రదించాలని తెలిపారు.

పంట సాగు... విత్తనాల వివరాలు

వానాకాలం 2024 కాలానికి సంబంధించి పంట సాగు విస్తీర్ణం, అవసరమైన విత్తనాలు, అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పత్తి 568735 ఎకరాలలో సాగు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అందుకోసం 1421837 ప్యాకెట్ల విత్తనాలు అవసరం కాగా ప్రైవేట్ విత్తన విక్రయ కేంద్రాల ద్వారా 598746 ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

వరి పంటకు సంబంధించి 508444 ఎకరాలలో సాగు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా 122533 ప్యాకెట్ల విత్తనాలను సహకార విత్తన విక్రయ కేంద్రాలలో 631 ప్యాకెట్లు అందుబాటులో ఉండగా ప్రైవేట్ విక్రయ కేంద్రాలలో 7201 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి.

కందులు 3940 ఎకరాలు, అవసరమైన విత్తనాలు 158 క్వింటాళ్లు కాగా ప్రైవేట్ విక్రయ కేంద్రాలలో 20 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయి. జీలుగా కు సంబంధించి 29583 ఎకరాలలో సాగు అంచనా వేయగా 3550 విత్తనాలు అవసరం అవుతాయి. అందుకుగాను సహకార విత్తన విక్రయ కేంద్రాలలో 2040 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. జనుముకు సంబంధించి 5800 ఎకరాలలో అంచనా వేయగా 696 టన్నుల విత్తనాలు అవసరం కాగా సహకార విత్తన విగ్రహ కేంద్రాల ద్వారా 664 కింటా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. మిగతా పప్పు దినుసులకు సంబంధించి 1578 ఎకరాలలో సాగు అంచనా వేయగా 126.5 క్వింటాల విత్తనాలు అవసరం కాగా సహకార విత్తన విక్రయ కేంద్రాలలో 4 క్వింటాళ్లు, ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాలలో 40 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.

నిలువ నీడ లేదు...తాగ నీరు లేదు

- మండుటెండల్లో ఉపాధి పనులు
- వసతుల కల్పనలో అధికారులు విఫలం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పథకం ద్వారా పనులు చేసే కూలీలు మండుటెండలో పనులు చేస్తూ మగ్గిపోతున్నారు. కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉంటున్నాయి. దీంతో ఉపాధి కూలీలు ఎండలకు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు పని ప్రదేశాలలో మంచినీరు, మజ్జిగ, ఫస్ట్ ఎయిడ్స్ కిట్‌లు అందుబాటులో లేకపోవటంతో పలుచోట్ల కూలీలు అస్వస్థతకు గురవుతున్నారు. మండలంలో వివిధ గ్రామాలలో దాదాపు 12400 జాబ్ కార్డులకు గాను 28 వేల మంది ఉపాధి కూలీలు నిత్యం ఉపాధి పనుల్లో నిమగ్నమవుతున్నారు. అయితే పని జరుగుతున్న ప్రదేశంలో అవసరమైన వసతులు కల్పించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటూ మండుటెండల్లో చెమటోడుస్తున్నారు. కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. పని చేసే సందర్భంలో గాయపడినా, అస్తవ్యస్తతపు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందించేందుకు ప్రథమ చికిత్స కిట్లులు అందుబాటులో ఉంచకపోవడం, ఎండలో త్రాగునీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట మంచినీటి వసతితో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు ఇవ్వాలని టెంట్లతో నీడ కల్పించాలని జిల్లా కలెక్టర్లు, పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నప్పటికీ ఎక్కడైనా కనీస వసతులు కల్పించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో గుడారాలు మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామాల ఉపాధి హామీ కూలీలు అధికారులను వేడుకుంటున్నారు. ఇదే సంఘటన మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో గురువారం జరగడంతో ఉపాధి హామీ కూలీలు గతవారం టెంటు ఏర్పాటు చేసిన అధికారులు ఈ వారం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని, ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు టెంటు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసేవారని కానీ ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి హామీ పథకం నీరుగారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇకనైనా కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం

ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయాలి.



కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ ఎస్ వెంకట్రావ్
- విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సూర్యాపేట

నకిలీ విత్తనాలు అమ్మినా.. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని సూర్య ఆగ్రో ట్రేడర్స్, రాఘవేంద్ర ఆగ్రో ట్రేడర్స్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు, విత్తనాల నిల్వను పరిశీలించారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని,విత్తనాలు విక్రయించేటప్పుడు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాల అని ఆయన పేర్కొన్నారు .విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా వ్రాయాలని తెలిపారు. రోజువారి రైతులకు విక్రయించే వివరాలు ప్రత్యేక రిజిస్టర్లు నమోదు చేయాలి కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ లోకేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజగోపాల్ , మండల వ్యవసాయ అధికారి దినకర్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

పదవుల కోసం ఆరాటం కాదని, ప్రజా సంక్షేమం కోసం, నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పరితపించే గొప్ప మనసున్న నాయకులు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అని మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు రాములు గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాలగాని మల్లికార్జున్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి చికిత్స పొందుతూ మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మండల నాయకుల ద్వారా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకునే గొప్ప నాయకుడు కిషోర్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ హరిబాబు, బర్ల సోమన్న, లింగయ్య నగేష్, యాకయ్య సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కారుకు యాక్సిడెంట్ చేసిన కంటైనర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని భువనగిరి రూరల్ ఎస్సై కి ఫిర్యాదు చేసిన సంఘటన మండలంలోని అనంతారం గ్రామ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్లోని నారాయణగూడకు చెందిన పడాల అక్షిత తన స్నేహితులతో కలిసి యాదగిరిగుట్టకు వస్తుండగా, మార్గమధ్యంలో అనంతారం ఫ్లైఓవర్ పై కంటైనర్ వెనకవైపు నుంచి కారును ఢీ కొట్టింది. కారును ఢీకొట్టడంతో కారు పల్టీకొట్టింది. కారు పూర్తిగా డామేజ్ కాగా, వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు గమనించి వెంటనే వారిని కారు నుంచి బయటకు తీశారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్ డ్రైవర్ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అక్షిత ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

స్టాక్ వివరాలు డిస్‌ప్లే చేయాలి

- మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అధికృత డీలర్ లు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయ స్టాక్ వివరాలు డిస్‌ప్లే చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్ ఆదేశించారు. గురువారం మండలంలోని నార్కట్ పల్లి , జువ్వి గూడెం, అమ్మనబోలు గ్రామాల్లో ఉన్న వ్యవసాయ ఉత్పత్తుల ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమాలు,జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల నిర్మూలన పై వ్యవసాయ, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.. మండలంలోని అధీకృత డీలర్ల ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వ్యవసాయ ఉత్పత్తులు విత్తనాలు ఎరువులు, పురుగుమందుల అమ్మకంలో డీలర్లు పాటించవలసిన నియమ నిబంధనలు వివరించారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు క్రయ విక్రయాలు జరిపితే పి.డి యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతు వారిగా సపరేటు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి


నవతెలంగాణ-కేతపల్లి



విత్తన డీలర్స్ రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని నకిరేకల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీరామారావు నాయక్ అన్నారు. కేతపల్లిలో గురువారము విత్తన డీలర్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం కేతేపల్లి మండల పరిధిలోని వివిధ అధికృత విత్తనాలు ఎరువుల దుకాణాలను నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రామారావు నాయక్ తనిఖీ చేసి రైతులకు ఎరువులను తప్పనిసరిగా ఇ పిఓఎస్ ద్వారానే అమ్మాలని ఆదేశించారు. ఎరువుల వాస్తవ నిల్వలకు ఇపిఓయస్ నిల్వలకు కు ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం వానాకాలం సమీపిస్తున్నందున అందరు డీలర్స్ కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎంఆర్‌పి ధరకే అమ్మాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం, ఏ ఈ ఓ బాలరాజ్, వీరేష్, ఉమేష్, డీలర్స్ పాల్గొన్నారు.

మంత్రాలు చేస్తున్నాడన్న నెపంతో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మంత్రాలు చేస్తున్నాడన్న నెపంతో వ్యక్తిని హత్య చేసిన ఘటన చిట్యాల మండలంలోని గుంద్రంపల్లి గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల జవాజి శ్యామ్ ఇంట్లో పండుగ జరగగా వరుసకు తాత అయిన జవాజీ సాయిలు(75)ని ఆహ్వానించగా పండుగకు రాలేదు. తనపై మంత్రాలు చేస్తున్నాడని అనుమానం పెంచుకొని జవాజీ సాయిలు వ్యవసాయ బావి వద్ద ఉండగా జవాజీ శ్యామ్ గొడ్డలితో దారుణంగా నరికి చంపాడు. విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ సైదాబాబ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతునికి భార్య, కుమారుడు ,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుమారుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్‌పల్లి సీఐ నాగరాజు తెలిపారు.

గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి

విత్తన డీలర్లు ప్రభుత్వం గుర్తింపు పొందినటువంటి కంపెనీ రకాల విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని ఏడిఏ విజయలక్ష్మి అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్ ముంతల్పహాడ్ రైతువేదిక నందు కొండమల్లేపల్లి, పీఏపల్లి మండలాల పరిధిలోని ఉన్నటువంటి విత్తన, ఎరువుల షాప్ నిర్వాహకులకు డీలర్లకు నిర్వహించినటువంటి అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విత్తనాలు కొనుగోలు చేసినటువంటి ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని విడిగా ఉన్నటువంటి లూజ్ విత్తనాలను అమ్మ రాదని అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు ఎస్. వెంకన్న, పాండు, ఏఈవోలు సురేష్, సర్దార్, డీలర్లు ఏ వెంకటేశ్వర్లు, బి. అంజనేయులు, విటల్, శ్రీనివాస్, రమేష్, శోభన్ బాబు, అంజిరెడ్డి, పరమేష్, విజయ్ తదితర విత్తన, ఎరువు షాపుల నిర్వాకులు పాల్గొన్నారు.

రైతులు పత్తి విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి



చింతపల్లి

చింతపల్లి : రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిణి పి.శ్రావణ కుమారి రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని హోమంతాలపల్లి, ధైర్యపురి తండా, దేన్య తండా, కుర్మేడు ,వర్కాల గ్రామపంచాయతీ రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లు తప్పకుండా తీసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు విధిగా సర్వేనెంబర్ వారీగా వేసిన పంట వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు . రైతులు విత్తన కొనుగోలులో విచారణ లు మరియు సలహాల కొసం హెల్ప్ లైన్ నెంబర్ ను (7288800023)సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల ఏ ఈ ఓ లు అరుణ, నర్సింహా, మధు, మాధురి, మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - నిడమనూరు

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం), సీఐటీయు ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని , చాలిచాలని జీతాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఇచ్చే నామమాత్ర పు జీతాన్ని కూడా సక్రమంగా ప్రతినెలా ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా వీధిలైట్లు పన్నుల వసూలు, డంపింగ్ యార్డ్ తదితరుల పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ఆరోగ్య రక్షణకు ఎటువంటి సేఫ్టీలు లేవన్నారు. కార్మికులకు కావలసిన బట్టలు చెప్పులు సబ్బులు నూనెలను ఇవ్వాలని పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ సీఐటియు మండల అద్యక్షుడు కోమండ్ల గురువయ్యా కార్మికులు క్రాంతి వెంకటమ్మ రాములు లతీఫ్ సైదమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జూన్1 నుండి బియ్యం సరఫరా

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జూన్ మాసానికి సంబంధించి 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నట్లు డీఎస్ఓ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 466061 కార్డుదారులకు 6833.686 మెట్రిక్ టన్నుల కేటాయించబడినట్లు పేర్కొన్నారు. కావున లబ్ధిదారులు రేషన్ షాప్‌ల ద్వారా ఉచితంగా బియ్యాన్ని పొందాలని తెలిపారు. రేషన్ డీలర్లు తమకు సూచించిన సమయానికి అనుగుణంగా షాపులను తెరిచి ఉంచాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడు 6 కేజీల బియ్యాన్ని, అంత్యోదయ కార్డు కలిగిన లబ్ధిదారుడు 35 కేజీల చొప్పున, అన్నపూర్ణ కార్డు కలిగిన లబ్ధిదారుడు 10 కేజీల బియ్యాన్ని ఉచితంగా పొందాలని తెలిపారు.